ముదిరాజ్‌లు ఐక్యతతో అన్నింట అభివృద్ధి చెందాలి

- సమష్టి కృషితో ఫంక్షన్ హాల్ ఏర్పాటు అభినందనీయం
- నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

గంభీరావుపేట, జూన్ 8 : ముదిరాజ్ యువకులు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ఆదర్శంగా నిలవాలని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీంద ర్‌రావు సూచించారు. మండలంలోని లింగన్న పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న ముదిరాజ్ ఫంక్షన్‌హాల్, కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు. స్థానిక ముదిరాజ్ సభ్యులతో కలిసి ఫంక్షన్ హాల్‌ను కొండూరి రవీందర్‌రావు, విగ్రహాన్ని నిజాంపేట కార్పోరేటర్ ఆగంపాండు ఆవిష్కరించారు. ముదిరాజ్ యువత ఐక్యతతో ముందుకు సాగితే వంద సంవత్సరాల చరిత్ర తిరిగి రాయగల సత్తా మీకు ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చొక్క రాము, ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నగేశ్, ఉపాధ్యక్షుడు తోడేటి సత్యం, బీసీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సయ్యగౌడ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు లింగన్నగారి దయాకర్‌రావు, సభ్యులు లక్ష్మణ్, పిట్ల బాబు, దేవేందర్, ఇస్తారి, లింగం, గాలయ్య ఉన్నారు.


ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న కొండూరు రవీందర్‌రావు

గోశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- నేడు రాజన్న కోడెల పంపిణీ

వేములవాడ టౌన్,జూన్ 8 : గోశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఆదివారం తిప్పాపురంలోని గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోశాలలో ఉన్న ఆరోగ్యవంతమైన కోడెలను స్థానిక రైతులకు ఉచితంగా సోమవారం పంపిణీ చేయనున్నట్లు, కోడెల పంపిణీకి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. కోడెల పంపిణీ చేసే రైతులకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరించాలని, రైతుల దగ్గరి నుంచి డిక్లరేషన్ తీసుకున్న తర్వాత మాత్రమే వాటిని పంపిణీ చేయాలన్నారు. గోశాలలో అనారోగ్యంతో ఉన్న కోడెల ఆరోగ్య స్థితిగతులను కలెక్టర్ సంబంధిత వెటర్నరీ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న కోడెలకు పశువైద్యాధికారులు చికిత్స అందిస్తున్నట్లు, గోశాల పరిసరాలను శుభ్రం చేసి, గడ్డిని తొలగించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌ను ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, పశువైద్యాధికారులు ఉన్నారు.

పశు వైద్యాధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

రామోజీరావు జీవితం స్ఫూర్తిదాయకం

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

సిరిసిల్ల టౌన్, జూన్ 8 : పద్మవిభూషన్ రామోజీరావు తమకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం సిరిసిల్లలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రామోజీరావు వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రామోజిరావు చిత్రపటం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, రామోజీరావుతో తమకు ఉన్న అనుబంధం మరిచిపోలేనిదని గుర్తుచేశారు. రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధనలో మరింత ముందుండాలని ఆకాంక్షించారు. చంద్రయాన్ ప్రయోగించిన రోజు ఆయనతో గడిపిన క్షణాలు ఇంకా తమ కళ్ల మందే మెదులుతున్నాయన్నారు. జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, పట్టణాధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ, తదితర నాయకులున్నారు.

నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్


సిరిసిల్ల టౌన్ : మాగంటి గోపినాథ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్

మాగంటి మృతి బాధాకరం

సిరిసిల్ల టౌన్, జూన్ 8 : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణం బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటం వద్ద నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి గోపినాథ్ అందించిన సేవలు చిరకాలం నిలిచిపోతాయని స్మరించుకున్నారు. గొప్ప నాయకుడిని కోల్పోవడం పార్టీకి, జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి తీరనిలోటని అభివర్ణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, సింగిల్‌విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సీనియర్ నాయకుడు న్యాలకొండ రాఘవరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, కుంబాల మల్లారెడ్డి, వేణుగోపాల్‌రావు, రాజిరెడ్డి, ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, నర్సయ్య తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట, జూన్ 8 : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందగా ఎల్లారెడ్డిపేట మాజీ జడ్పీటీసీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీ కృష్ణహరి ఆధ్వర్యంలో మాగంటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ జడ్పీటీసీ చీటీ లక్ష్మణ్ రావు, నాయకులు అందే సుభాష్, ఎడ్ల సందీప్, గుల్లపల్లి నరసింహారెడ్డి, సీత్యా నాయక్, నర్సింలు, మురళి, సుధాకర్‌రావు, హసన్ ఉన్నారు.

ఇవేమీ పనులు పరమేశ!

- ముందు చూపులేని నిర్మాణ పనులు
- మురుగు కాల్వలోనే గోడ నిర్మాణం
- పనుల్లో కానరాని నాణ్యత

వేములవాడ రాజన్న ఆలయ తిప్పాపూర్ గోశాలలో గతంలో కట్టిన మురుగు కాల్వలోనే నిర్మిస్తున్న గోడ

వేములవాడ, జూన్ 8 : రాజన్న ఆలయంలో అభివృద్ధి పనుల తీరు చూస్తుంటే ఆ పరమేశ్వరుడికి అర్థం కావాలన్నట్లుగా ఉంది. ముందు చూపు లేని పనులతో సదరు అధికారులు చేపడుతున్న నిర్మాణ పనులు ఏమాత్రం అవగాహన లేని వ్యక్తులు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. వేములవాడ రాజన్న ఆలయ గోశాలలో కోడెలు మృతి చెందుతున్న తరుణంలో ప్రత్యేక ఏర్పాట్లను చేపడుతున్నారు. దాదాపు రూ. కోటితో చేపడుతున్న నిర్మాణ పనులు అధికారుల అలసత్వానికి నిలువుటద్దంలో ఉన్నాయి. తిప్పాపూర్ గోశాలలోని పడమటి భాగంలో నిర్మిస్తున్న షెడ్డు ప్రహరీ గోడ ఏకంగా మురుగు కాల్వలోనే నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నారు. సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాజన్న ఆలయ గోషాలలోని వర్షపు నీటితో పాటు మురుగు నీరు కూడా బయటకు వెళ్లేందుకు రూ. 20 లక్షలతో గతంలోనే లోపలి భాగంలో కాల్వ నిర్మాణాన్ని చేపట్టారు. ఇక గోశాలలో కోడెల కోసం ఆగమేఘాల మీద చేస్తున్న అభివృద్ధి పనుల్లో ఏకంగా గతంలో నిర్వహించిన మురుగు కాల్వలోనే ప్రహరీ నిర్మాణం చేపడుతున్నారు. అయితే కాల్వ విస్తీర్ణం తగ్గి నీటి నిలువలు పెరిగిపోతే మళ్లీ గోడలు కూలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సదరు విభాగం అధికారులు గుర్తించకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ విషయమై ఇంజినీరింగ్ విభాగం అధికారులను వివరణ కోరగా, ఒక్క ఫిట్ గ్యాప్ ఉందని ఇందులో నుంచి నీళ్లు వెళ్తాయని చెప్పుకొచ్చారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించే పనుల్లో నాణ్యత లోపాలు ముందు చూపు లేని పనులు రాజన్నకు నిరుపేద భక్తుల కానుకలైన ఇక నీవే చూడాలి అంటున్నారు రాజన్నను.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ, జూన్ 8 : వేములవాడ పట్టణానికి చెందిన వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ 21వ వార్డు చెందిన నాయకుడు బత్తుల దేవరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 30 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు సిరిగిరి రామ్‌చందర్, నరాల శేఖర్ తదితరులు ఉన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

మల్కపేటలో వైద్య పరీక్షలను చేస్తున్న వైద్యులు

కోనరావుపేట, జూన్ 8 : మండలంలోని మల్కపేటలో మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని కరీంనగర్ మెడికవర్ దవాఖాన వారు నిర్వహించారు. సుమారు వంద మందికి బీపీ, షుగర్, సీబీపీ, ఈసీజీ వంటి పరీక్షలను చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైద్యులు రాంపాల్, మెడికవర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనజర్ కోట కర్ణాకర్, లక్ష్మీరాజం, శ్రీకాంత్, మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట, జూన్ 8: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరో తగరతిలో ఖాళీ ఉన్న సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అంచ శివకుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో వంద సీట్లకు గాను 17 సీట్లు ఖాళీగా ఉన్నాయని, నేటి నుంచి ఈ నెల 18 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ ఒర్జినల్ సర్టిఫికెట్లను తీసుకోనిరావాలని చెప్పారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మెరిట్ స్కాలర్షిప్‌నకు విద్యార్థుల ఎంపిక

వేములవాడ రూరల్, జూన్ 8 : మండలంలోని మర్రిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ మెరిట్ స్కాలర్షిప్‌నకు ఎంపికయ్యారని హెచ్ఎం మాధవీలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మర్రిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న టీ గంగజల, హంసిని జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్‌నకు ఎంపిక కావడంతో వారికి ప్రతి ఏడాది రూ.12 వేలను ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మాజీ సర్పంచ్ మల్లేశం, అమ్మా అదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

కేరళ మోడల్ స్కూల్‌పై చర్యల తీసుకోవాలి

ఇల్లంతకుంట, జూన్ 8 : మండల కేంద్రంలోని కేరళ మాడల్ హైస్కూల్‌పై చర్య తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ విద్యాశాఖను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారం మండలంలోని తాళ్లపెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల గేటుకు కేరళ మోడల్ స్కూల్ ఫ్లెక్సీని కట్టారని, కనీసం ప్రభుత్వ పాఠశాల అని కూడా చూడకుండా ఇంత నిర్లక్ష్యంగా ప్రభుత్వ బడులకే ఫ్లెక్సీలు కట్టడం సరికాదన్నారు. ప్రభ్వ పాఠశాలల విద్యార్థులనే ఎంపిక చేసుకుని ఈ ఫ్లెక్సీలు కట్టడం ప్రభుత్వ పాఠశాలలపై వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఆటంకం కలిగించే ప్రైవేట్ పాఠశాలల పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృత్తం కాకుండా అధికారులు గట్టిగా చర్యలు తీసుకోవాలన్నారు.

గుంతను పూడ్చండి సారూ..

కోనరావుపేట, జూన్ 8 : మామిడిపల్లి, ఎన్గల్ గ్రామాల మధ్యలోని రోడ్డుపై ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మధ్యలో ఉన్న పైపుల వద్ద మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో అటుగా వెళ్తున్న ప్రయాణికులకు, రైతులకు ఇబ్బందిగా మారింది. అధికారులు చొరవ చూపి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మామిడిపల్లి, ఎన్గల్ గ్రామాల మధ్యలో ధ్వంసమైన రోడ్డు

జ్వరంతో చిన్నారి మృతి

- ఒత్తిడిలో ఆశ కార్యకర్తలు
- ఆరువేల జనాబాకు ఇద్దరే
- బొప్పాపూర్‌లో ఘటన

ఎల్లారెడ్డిపేట, జూన్, 8 : బొప్పాపూర్‌కు చెందిన మోతుకు రామచంద్రం-రవళి దంపతుల కూతురు హిమాన్షి(4) జ్వరం భారిన పడి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, మృతి చెందిన చిన్నారి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రం-రవళి దంపతులకు అను (6), హిమాన్షి (4) ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రామచంద్రం బతుకుదెరువు కోసం గల్ఫ్ బాట పట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రామచంద్రం చిన్న కూతురు హిమాన్షికి శుక్రవారం రాత్రి జ్వరం రావడంతో సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించి ఇంటికి తీసుకొచ్చారు. శనివారం రోజంతా బాగానే ఉన్నప్పటికీ రాత్రి విచిత్రంగా ప్రవర్తించడం మొదలు పెట్టింది. దీంతో పాటు జ్వరం ఉందని గమనించిన చిన్నారి తల్లి మరోమారు సిరిసిల్లకు చికిత్స కోసం తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరిస్థితి విశమంగా ఉందని, చెప్పడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కొద్దిసేపటికే చిన్నారి మృతి చెందిందని వైద్య సిబ్బంది తెలుపడంతో చిన్నారి తల్లి రోదనలు మిన్నంటాయి. చిన్నారి మృతి చెందిన సమాచారంతో ఆమె తండ్రి రామచంద్రం గల్ఫ్ నుంచి రావడానికి సమయం పడుతుందని బాడీ ఫ్రీజర్‌లో ఉంచారు. కాగా, విశజ్వరం భారిన పడి చిన్నారి మృతి చెందిన ఘటనతో ఆశ కార్యకర్తలు గ్రామంలో సర్వే చేపట్టారు. కాగా, బొప్పాపూర్‌లో ఆరువేల జనాబా ఉండగా, కేవలం ఇద్దరు ఆశ కార్య కర్తలు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో ముగ్గురు ఆశ కార్యకర్తలు ఉండగా, ఒక ఆశ కార్యకర్త అనారోగ్యంతో పని మానేసింది. రానున్నది వర్షాకాలం కావడంతో విశజ్వరాలు పెరిగే ప్రమాదం ఉందని, ఓవైపు విశజ్వరాలు, మరోవైపు అధిక జనాబా ఆరోగ్య వివరాల సేకరణ ఎన్ని ఇబ్బందులు తెస్తాయోనని అంటున్నారు. జనాబాకు అనుగుణంగా ఆశ కార్యకర్తలను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హిమాన్షి(ఫైల్)

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- మండల విద్యాధికారి మురళీనాయక్
- గోవిందరావుపేట తండాలో బడిబాట

కోనరావుపేట, జూన్ 8 : ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి మురళీనాయక్ అన్నారు. మండలంలోని గోవిందరావుపేట తండాలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులతో గ్రామ సమావేశం నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలపై అవగాహన కల్పించారు. నాణ్యమైన దుస్తులతో పాటు రుచికరమైన భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాభోదన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా విద్యార్థుల చదువుపై అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ విద్య కుంటుపడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో సైతం విద్యను బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రైవేట్ బడులకు ఫీజులు చెల్లించి ఇబ్బంది పడకుండా నాణ్యమైన భోదన అందిస్తున్న ప్రభుత్వ బడిలో చేర్పించాలని సూచించారు. ఈ మేరకు తండావాసులు ముందుకు వచ్చి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. దీంతో తండావాసులను ఎంఈవో మురళీనాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ అభినందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవిత, మాజీ సర్పంచ్ జగన్‌నాయక్, అంగన్‌వాడీ టీచర్, తండావాసులు ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న మండల విద్యాధికారి మురళీనాయక్

యాదవ హక్కుల పోరాట సమితి కార్యవర్గం

గంభీరావుపేట, జూన్ 8 : మండల యాదవ హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్‌యాదవ్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా దోమకొండ కృష్ణకాంత్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బొంగు మల్లేశం, కోశాధికారిగా గొడుగు దేవయ్య, ఉపాధ్యక్షుడిగా ఎక్కలదేవి చంద్రం, చెరుకూరి అఖిల్, అగ్గతి పోచయ్య, చేకూటి మహేశ్, సంయుక్త కార్యదర్శి మెండె దేవయ్య, తదితరులను కార్యవర్గ సభ్యులు, సలహాదారులుగా ఎన్నుకున్నారు.

నాంపెల్లిలో ములుగు జిల్లా వాసి మృతి

వేములవాడ రూరల్, జూన్ 8 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి లక్ష్మీనర్సింహ స్వామి గుట్టపైన ఉన్న కోనేరులో పడి ములుగు జిల్లా వాసి మృతి చెందాడు. వేములవాడ పట్టణ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా ముల్లంపల్లి మండలం భూపాల్‌నగర్ (పందికుంట)కు చెందిన సాదం సమ్మయ్యకు ముగ్గురు కుమారులు కాగా, సాదం రాజు (32) రెండో కుమారుడు వరంగల్ జిల్లా కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ, ఎంఈడీ పూర్తి చేసి, ప్రభుత్వ కొలువుల కోసం ప్రిపేర్ అవుతున్నాడు. తిరుపతి, వేములవాడ దైవదర్శనాల కోసం వెళ్లి వస్తానని ఈనెల 5 ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి బయలుదేరాడు. అదివారం ఉదయం 5.30కు రాజు బంధువైన జక్కుల మహేందర్ వేములవాడ దైవ దర్శనానికి వచ్చి రాజుకు కాల్ చేయగా, రాజు లిఫ్ట్ చేయలేదు. దీంతో రాత్రి మహేందర్‌తో రాజు ఉదయం నాంపెల్లి గుట్టపై ఉన్న లక్ష్మీనరిసహస్వామి ఆలయానికి వెళ్తానని చెప్పిన్నట్లు పేర్కొన్నాడు. రాజు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో నాంపెల్లి గుట్టపై వెతికసాగారు పక్కనే ఉన్న కోనేరులో రాజుకు సంబంధించిన బ్యాగు, చెప్పులు, పర్సు లభించడంతోఅనుమానంతో కోనేరులో పడి ఉంటాడని వెతికే ప్రయత్నం చేయగా, రాజు డెడ్‌బాడీ లభించింది. వేములవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కోసం బాడీని ప్రభుత్వ దవాఖానకు పంపించారు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

మృతి చెందిన రాజు (ఫైల్)

అ'పూర్వ' సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రుద్రంగి, జూన్ 8 : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పదో తరుగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మండలకేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముందుగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దాడి ప్రాణం మీదకు తెచ్చిందా..?

- యాక్సిడెంట్ చేశాడని వ్యక్తిపై దాడి
- అపస్మారక స్థితిలో బాధితుడు
- చికిత్స కోసం వరంగల్‌కు తరలింపు

ఎల్లారెడ్డిపేట, జూన్ 8 : రోడ్డుపై వస్తున్న ఓ కారును ఢీకొట్టాడని అటుగా వెళ్తున్న పలువురు ప్రయాణికులు అతిగా స్పందించి చట్టాన్ని చేతులోకి తీసుకొని ఓ యువకుడిని చితకబాధిన ఘటనలో కోమాలోకి వెళ్లిన ఘటన శనివారం వెలుగు చూసింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా అంకిరెడ్డిపాలెం మండలం నల్లపాడుకు చెందిన చల్ల గిరిధర్‌రెడ్డి ఉపాధి కోసం నిజామాబాద్‌లో ఉంటున్నాడు. శుక్రవారం తాను తన భార్య సంగీత, వదిన రాధ, వదిన కూతుర్లు సాత్విక, సాహిత్య, మనోజ్ఞను కారులో ఎక్కించుకొని వేములవాడ రాజన్న దర్శననానికి వెళ్లి తిరుగు పయనమయ్యారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు తిమ్మాపూర్ క్రాసింగ్ వద్దకు చేరుకోగానే దుమాలకు చెందిన పాముల సతీశ్ తన పికప్ వాహనంతో ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టాడు. దీంతో కారులో ఉన్న వారికి గాయాలు కాగా, కారు నడుపుతున్న గిరిధర్‌రెడ్డి పికప్ డ్రైవర్‌పై కారుదిగి ఆగ్రహం వ్యక్తం చేశాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న పలువురు వాహనదారులు, పాదాచారులు ఆగ్రహంతో పికప్ నడిపిన సతీశ్ అనుచితంగా ప్రవర్తించాడనే నేపంతో ఇష్టారీతిన చితకబాదారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోగానే, కొట్టడం ఆపేయగా కారులో ఉన్న వ్యక్తులను చికిత్స కోసం సీహెచ్‌సీకి తరలించారు. దాడికి గురైన సతీశ్‌ను మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అతడి పరిస్థితి విశమించిందని వైద్యులు చెప్పగానే కరీంనగర్‌లోని చలిమెడ దవాఖానకు అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించినప్పటికీ ఇంకా అపస్మారక స్థితిలోనే ఉన్నట్లు బాధితుడి బంధువులు ఆవేదనగా తెలిపారు. మందలించి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాల్సిన ప్రయాణికులు దాడి చేసి సతీశ్ ప్రాణాల మీదకు తెచ్చిందని గ్రామస్తులు తెలిపారు. బాధితుడు సతీశ్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో చికిత్సకు ప్రభుత్వం సాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

వరంగల్‌లో ఎంజీఎంలో చికిత్స పొందుతున్న సతీశ్

తాడిచెట్టు పైనుడి పడి గీత కార్మికుడికి గాయాలు

బోయినపల్లి రూరల్, జూన్ 8: తడ గొండ గ్రామానికి చెంది న చింతలకోటి రమేశ్ గీత కార్మికుడు తాడి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. రమేశ్ రోజువారీగా ఆదివారం సాయం త్రం కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి పడడంతో తీవ్ర గాయాలు కాగా, గమనించిన స్థానికులు చికిత్స కోసం దవాఖానకు తరలించారు. బాధితుడిని ప్రభుత్వం ఆడుకోవాలని గ్రామస్తులు కోరారు.

రమేశ్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

వేములవాడ రాజన్న క్షేత్రంలో సగర క్షత్రీయ

అన్నదాన సత్రం నిర్మాణానికి భూమిపూజ

వేములవాడ, జూన్ 8 : రాజన్నక్షేత్రంలో రాజరాజేశ్వర సగర క్షత్రియ అన్నదాన సత్రం భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ హాజరై భూమిపూజలో పాల్గొని పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్రం అధ్యక్షుడు తాడిశెట్టి విద్యాసాగర్ రాష్ట్ర కోశాధికారి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి సీత కమలాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీశ్ సాగర్, భిక్షపతి సాగర్, కార్యదర్శులు బంగారు ఆంజనేయులు, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రవంతి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సతీశ్, కరీంనగర్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సమ్మన్న, ములుగు జిల్లా అధ్యక్షుడు కోడిపాక రవి, రాష్ట్ర, వివిధ జిల్లా సంఘాల నాయకులు, సగర బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

శుభకార్యాలకు కొద్దిరోజుల విరామం

జూలై 26 నుంచి మళ్లీ మంచి ముహూర్తాలు

వేములవాడ టౌన్, జూన్ 8 : పెళ్లి పనులు ప్రారంభించడం దగ్గర నుంచి అన్ని పనులకు ముహూర్తాలు చూస్తారు. అటువంటి ముహూర్తాలకు 47 రోజుల పాటు బ్రేక్ పడింది. ఈ ఏడ